TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 38 సోమవారం 21 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in






## ముంచుకొస్తున్న మరో తుఫాను

### – ఆ ప్రాంతంలో భారీ వర్షాలు

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు, అక్టోబర్ 20 : ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ కీలక ప్రకటన చేసింది. భారత వాతావరణ విభాగం సూచనల ప్రకారం ఉత్తర అండమాన్ సముద్రం మీదుగా ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో తూర్పుమధ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న ఉత్తర అండమాన్ సముద్రం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ అల్పపీడనం పశ్చిమ-వాయవ్య దిశగా పయనించి అక్టోబర్ 22 ఉదయం నాటికి వాయుగుండంగా మారి.. 23 అక్టోబర్ నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం వెల్లడించింది. ఈ తుపాను వాయవ్య దిశగా పయనించి అక్టోబర్ 24 ఉదయం నాటికి ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంకి చేరుకునే అవకాశం ఉందని తెలిపింది.దీని ప్రభావంతో అక్టోబర్ 24, 25 ఉత్తరాంధ్రలో విస్తృతంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అప్రమత్తం చేసింది. అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అక్టోబర్ 23, 24న పశ్చిమ మధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో గంటకు 45-65 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని అప్రమత్తం చేసింది. సముద్రం అలజడిగా ఉంటుందని, అక్టోబర్ 24 వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచన చేసింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగిరావాలని అప్రమత్తం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించింది. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

## మోదీపై కంచి శంకరాచార్య ప్రశంసలు

### ఎన్డీయేకి కొత్త అర్థం చెప్పిన స్వామీజీ



వారణాసి, అక్టోబర్ 20 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై కంచి కామకోటి పీఠం శంకరాచార్యులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ప్రశంసలు కురిపించారు. భగవంతుని ఆశీస్సుల వల్లే మోదీ వంటి మంచి నేతలు మన ముందుకు వచ్చారని, మోదీ ద్వారా భగవంతుడు ఎన్నో మంచి పనులు చేయిస్తారని కొనియాడారు. వారణాసిలోని ఆర్‌జే శంకర్ కంటి ఆసుపత్రిని ప్రధానమంత్రి ఆదివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయేంద్ర సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ, మనదేశం ఎన్నో అడుగులు ముందుకు వేసిందని, ఈ ప్రగతి వెనుక పటిష్టమైన నాయకత్వం ఉందని అన్నారు. భగవంతుని ఆశీస్సులతోనే మోదీ వంటి మంచి నేతలు మనముందుకు వచ్చారని, మోదీ

2లో



## విజయనగరం జిల్లా గొర్లలో వరుస మరణాలపై సమగ్ర విచారణ

### నారా చంద్రబాబు నాయుడు

హైదారాబాద్/అమరావతి,తెలంగాణ ముచ్చట్లు : విజయనగరం జిల్లా గొర్లలో వరసగా మరణాలు సంభవించడంపై సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ జరిపిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గొర్లలో ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సమీక్ష చేశారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం గొర్లలో డయేరియాతో 8 మంది చనిపోయిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవాళ(ఆదివారం) ఏపీ సచివాలయంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న పరిస్థితిని, బాధిత ప్రజలకు అందుతున్న వైద్య సాయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మరణాలు ఎలా సంభవించాయనే అనే అంశంపై వైద్య శాఖ అధికారులతో మాట్లాడారు. గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, సురక్షిత తాగునీరు అందజేస్తున్నామని జిల్లా అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకి వెల్లడించారు. అసలు ఘటనకు కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. విజయానంద్‌తో ఈ ఘటనపై విచారణ జరిపించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మరణాలకు అసలు కారణం ఏంటి, ఆయా ప్రభుత్వ శాఖల పరంగా ఉన్న సమస్యలు ఏంటి అనే అంశాలను తెలుసుకోవడానికి సమగ్ర విచారణ జరపాలని సీఎం చంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ


2లో

## అతనికి మరణ శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి

### బద్వేల్ ఘటనపై సీఎం చంద్రబాబు

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : వైఎస్ఆర్ జిల్లా బద్వేల్‌లో ప్రేమోన్మాది పెట్రోల్ దాడి ఘటనలో ఇంటర్ విద్యార్థిని మృతి చెందడంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేసును ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నేరస్థుడికి మరణశిక్ష స్థాయిలో శిక్ష పడేలా చూడాలని ఆదేశించినట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడేవారికి అతనికి పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలని అన్నారు.

## పేలుడు ప్రాంతంలో పౌడర్ మిశ్రమం, వైర్‌లు



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : అక్టోబర్ 20 : దేశరాజధాని లోని ప్రశాత్ విహార్ ఏరియాలో ఉన్న సీఆర్‌పీ ఎఫ్ కార్యాలయం సమీపం లో శనివారం ఉదయం జరిగిన పేలుడు ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగు తోంది. ఘటనా స్థలంలో తెల్లడి పౌడర్ మిశ్రమాన్ని కనుగొన్నట్టు అధికారులు తెలిపారు. ఈ పౌడర్ శాంపిల్స్‌ను ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ, ఎన్‌ఎస్‌జీ బృందాలు సేకరించాయని చెప్పారు. పేలుడు పదార్థాల చట్టం కింద ఢిల్లీ పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. కేసును అధికారికంగా స్పెషల్ సెల్‌కు బదిలీ చేయనున్నారు.

**విచారణపై..**


స్పెషల్ సెల్, ఎన్ఐఏ, సీఆర్‌పీఎఫ్, ఎఫ్ఎస్ఎస్, ఎన్ఎస్‌జీ బృందాలు ఘటనా స్థలిలో ఆధారాలు సేకరిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఆ ప్రాంతంలో కొన్ని వైర్లు కనిపించాయి. వీటిని బాంబు పేలుడుకు ఉపయోగించారా, లేక అంతకుముందు అక్కడ పడేసి ఉన్నాయా అనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. తెల్లటి పౌడర్ మిశ్రమం ఏమై ఉంటుందనే దానిని కూడా విశ్లేషిస్తున్నారు. దీనికి మండించే స్వభావం ఎక్కువగా, పేలుడు తీవ్రత తక్కువగా ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆధునిక పరిజ్ఞానంతో ఏరియా మొత్తాన్ని ఎన్ఎస్‌జీ మ్యాపింగ్ చేస్తోంది. బాంబు పెట్టిన వ్యక్తిని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

**ఢిల్లీ ముఖ్యమంత్రి స్పందన**

ఘటనపై ఢిల్లీ ముఖ్యమత్రి అతిషి సమాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. ఢిల్లీలో శాంతి భద్రతలతకు జవాబుదారీ కేంద్రానిదేనని అన్నారు. ఢిల్లీలో సెక్యూరిటీ సిస్టమ్‌ను తాజా పేలుడు ఘటన బహిర్గతం చేస్తోందన్నారు. శాంతి భద్రతల బాధ్యత బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానిదేని, కానీ బీజేపీ ఆ పని వదిలేసి ఢిల్లీలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నాలే చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే 1990 ముంబై పేలుళ్ల నాటి పరిస్థితే ఇవాళ్ల ఢిల్లీలో తలెత్తిందన్నారు. బహిరంగంగానే బుల్లెట్ కాల్పుల ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, గ్యాంగ్‌స్టర్లు డబ్బులు దోచుకుంటున్నారని, నేరస్థుల నైతికస్థైర్యం పెరిగిందని తప్పుపట్టారు.

## బద్రీనాథ్, కేదార్‌నాథ్‌లో ముఖేష్ అంబానీ పూజలు

### రూ.5 కోట్లు విరాళం



డెహ్రాడూన్: రిలయెన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఉత్తరాఖండ్‌లోని ప్రఖ్యాత కేదార్‌నాథ్ , బద్రీనాథ్ మందిరాలను ఆదివారంనాడు సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. బద్రీనాథ్ చేరుకోగానే ఆయనకు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అధ్యక్షుడు అజేంద్ర అజయ్ సాదర స్వాగతం పలికారు. చమోలీ జిల్లాలోని బద్రీనాథ్ ఆలయం, రుద్రప్రయాగ్ జిల్లాలోని కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యక పూజలు చేసిన అనంతరం టెంపుల్ కమిటీకి ఆయన రూ.5 కోట్లు విరాళంగా ఇచ్చారు. ముఖేష్ అంబానీ గత ఏడాది కూడా కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయ దర్శనానికి వచ్చారు. అయితే అప్పుడు ఆయన కుటుంబసభ్యులు కూడా వచ్చారు.

**నవంబర్ 3న కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు మూత :** శీతాకాలం సీజన్‌లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలు మంచుతో కప్పబడతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని నవంబర్ 3వ తేదీ ఉదయం 8.30 గంటలకు కేదార్‌నాథ్ ధామ్ ద్వారాలు మూతపడతాయి. బద్రీనాథ్ ద్వారాలు నవంబర్ 17వ తేదీ రాత్రి 9.07 గంటలకు మూసివేస్తారు. నవంబర్ 2న గంగోత్రి ద్వారాలు, నవంబర్ 4న తుంగనాథ్, నవంబర్ 20న మధ్యమహేశ్వర్ ద్వారాలు మూతపడతాయి.



## మరోసారి నేనే సీఎం..

### సిద్దూ ప్రభుత్వం పూర్తికాలం కొనసాగదు

బెంగళూరు, తెలంగాణ ముచ్చట్లు : 'మరోసారి నేను ముఖ్యమంత్రి' అవుతా.. జేడీఎస్ మనుగడకు ఎవ్వరి మద్దతు అవస రం లేదు.. అని కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి కుమారస్వామి ధీమా వ్యక్తం చేశారు. మండ్యలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

2లో

# సంపాదకీయం

## ఆర్నెల్లలో కోటి స్కూటర్లు.. ఏసీ కొనుగోళ్లు భారీగా!

దేశీయ వాహన రంగం దూసుకెళుతోంది. తాజాగా వెలువడుతున్న గణాంకాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్ 01 – మార్చి 31)లో మొదటి అర్ధభాగం (ఏప్రిల్ – సెప్టెంబరు)లో భారత టూవీలర్ మార్కెట్ కు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బైకులు.. స్కూటర్లు.. మోపెడ్లు కలిసి మొత్తంగా కోటికి పైనే అమ్ముడు కావటం ఆసక్తికరంగా మారింది. గత ఏడాది ఇదే సమయంలో అమ్మిన వాహనాలతో పోలిస్తే ఈ ఏడాది 16 శాతం ఎక్కువగా ఉండటం విశేషం. గత ఏడాది ఇదే కాలంలో (2023 ఏప్రిల్ సెప్టెంబరు)లో 87,39,406 వాహనాల్ని అమ్మితే.. ఈ ఏడాది ఇదే సమయంలో 1,01,64,980 టూవీలర్లను అమ్ముడు కావటం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం మొత్తంలో అమ్ముడైన 1.79 కోట్ల వాహనాల్లో ఈ ఆర్థిక ఏడాది మొదటి ఆర్నెల్ల లోనే 64 శాతం అమ్ముడు కావటం చూసినప్పుడు భారత టూవీలర్ల మార్కెట్ జోరు ఏ రీతిలో ఉందన్న విషయం అర్థమవుతుంది. కరోనాకు ముందు 2018–19 మొదటిఆర్నెల్లలో 1.15 కోట్ల టూవీలర్లు అమ్ముడయ్యాయి. అంటే.. ఆరేళ్ల తర్వాత మళ్లీ కరోనాకు ముందు టూవీలర్ల అమ్మకాల్లో కనిపించిన దూకుడు మళ్లీ రిపీట్ అవుతుందని చెప్పాలి. మూడు విభాగాల్లో (బైక్ లు.. స్కూటర్లు..మోపడ్లలో రెండు అంకెల వృద్ధి చూపటం ఇదే తొలిసారిగా చెబుతున్నారు. బైక్ ల మార్కెట్ లో 16.31 శాతం.. స్కూటర్ల విభాగంలో 22 శాతం.. మోపెడ్లలో 16.55 శాతం చొప్పున అధికంగా అమ్ముడైనట్లుగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. టూవీలర్ల మార్కెట్ ఇలా ఉంటే.. ఏసీల అమ్మకాల జోరు కూడా ఎక్కువగా ఉన్నట్లు ఇక్రా చేసిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 1.2 కోట్ల నుంచి 1.25 కోట్ల వరకు ఏసీలు అమ్ముడయ్యే వీలుందని చెబుతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో పోలిస్తే ఏసీల అమ్మకాలు దాదాపు 20 నుంచి 25 శాతం ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకుంటునన మార్పులు.. ఒక్కో కుటుంబంలో బహుళ ఆర్ఎసీలకు పెరుగుతున్న గిరాకీ.. పట్టణీకరణ.. వినియోగదారుల ఆదాయాలు పెరగటం లాంటి వాటి కారణంగా కొన్నేళ్లలో రూమ్ ఏసీల పరిశ్రమ వేగంగా డెవలప్ అవుతుందని ఇక్రా రిపోర్టు చెబుతోంది.

## అక్టోబర్ 21 సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టం) రద్దు

### – జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా

ఎన్టీఆర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : డ్రోన్ సమ్మిట్. డ్రోన్ షో కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందికి విధులు కేటాయించినందున ఈ నెల 21 వ తేదీ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టం) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఇన్చార్జ్ కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




## కోలాహలంగా అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం

(గుంటూరు), తెలంగాణ ముచ్చట్లు : సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు ఎసి కళాశాల ప్రాంగణం లో ఏపీజె అబ్దుల్ కలాం ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం కోలాహలం గా జరిగింది. సభ కు అధ్యక్షత వహించిన సంఘ గౌరవాధ్యక్షులు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగానూ పలు ఉన్నత రంగాల్లో నిష్ణాతులు గానూ తీర్చిదిద్దడంలో గురుదేవుల పాత్ర మురువలేనిదన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ విద్యారంగానికి చెందిన వంద మంది అధ్యాపక, ఉపాధ్యాయులు పలువురు డైరక్టర్లను ఘనంగా సత్కరించడం జరిగింది. వీరిలో తెనాలి కి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు వి ఉమామహేశ్వరరావు, మొవ్వా సత్యనారాయణ, సైన్స్ సెంటర్ డైరక్టర్ రాయపాటి శివ నాగేశ్వరరావు ను సత్కరించారు.



## సాబుజాన్ కి డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డు


బంటుమిల్లి, తెలంగాణ ముచ్చట్లు : సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్లో స్థానిక సెయింట్ జాన్స్ మోడల్ హై స్కూల్ నిర్వాహకులు సాబుజాన్ కి డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డు లభించింది. సదరు అవార్డు ను ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణరావు అందజేశారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు, ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేసినందుకు, ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చినందుకుగాను ఈ అవార్డు లభించినట్లు సాబుజాన్ తెలియజేశారు.సాబుజాన్ని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ సాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## సిమెంట్ రోడ్ల శంకుస్థాపన




బంటుమిల్లి, తెలంగాణ ముచ్చట్లు : బంటుమిల్లి మండలం కొర్లపాడు, అర్తమూరు గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని సిమెంట్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ సభల్లో ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వ ప్రజాపాలన చూస్తున్నారాన్నారు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడతానని పేర్కొన్నారు. రాబోవు ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని, ముఖ్యంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం,రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెడతానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుప్ప కూలిన వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం పనిచేస్తున్నారని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు. మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



అవనిగడ్డ, తెలంగాణ ముచ్చట్లు : అవనిగడ్డ శివారు కొత్తపేటలో ఆదివారం పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధి నిధులు రూ.15లక్షల 50 వేలతో చేపట్టిన మూడు నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. గ్రామంలోని అగ్రహారంలో ఉన్న శ్రీ సీతారామ చంద్రమూర్తి స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎంపీటీసీలు బొప్పన భాను, కటికల వసంత్, నాయకులు గరికిపాటి శ్రీను, దివి శ్రీను, భూపతి రేణుకయ్య, అడపా ప్రభాకర్, యలవర్తి చిన్నా, వాసు, ఉపాధి పథకం ఏపీఓ రవికుమార్, అధికారులు, కొత్తపేట జనసైనికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.సి, ఎస్. టి అభ్యర్థులకు ఉచిత డి.ఎస్.సి.కోచింగ్



నరసాపురం,తెలంగాణముచ్చట్లు : బి. ఈ.డి పూర్తి చేసి టెట్ నందు అర్హత పొందిన ఎస్.సి. మరియు ఎస్.టి అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ డి.ఎస్.సి. కోచింగ్ అందచేస్తు నట్లు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారి బాలు సాధన తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె వై ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు కలసి మీ కళాశాలలోనున్న బి. ఈ. డి. కళాశాల విద్యార్థులకు ఈ విషయాన్ని తెలియచేసి వారితో పాటుగా నరసాపురం పరిసర ప్రాంతాల విద్యార్థులందరూ ఎక్కువ సంఖ్యలో ఈ నెల 21 వ తేదీ లోపులో ఆన్లైన్ లో నమోదు చేసుకుని, 27 వ తేదిన జరగబోవు అర్హత పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని విన్నవించారు. ఈ విషయం పై స్పందించిన కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ, 'ఎస్.సి. ఎస్.టి విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ%శీ%, వాటిని అమలు చేసే అధికారిని అయిన బాలు సాధన ను' అభినందించారు. కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, బి.ఈ.డి. వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ కృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రూ అఫ్ విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమం




నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు : ట్రూ ఆఫ్ విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కరెంట్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ఇరువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలన కాలంలోనే ప్రజలపై విద్యుత్ బారాలను మోపుతుందన్నారు గతంలో వాడుకున్న విద్యుత్తుకు నేడు బిల్లులు వేసే విధానం ఏమిటని ప్రశ్నించారు చార్జీలలో ఇంధనం సర్దుబాటు మరియు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ బారాలను మోపడం అన్యాయం అన్నారు ఎన్నికలలో గత ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు అధిక ధరలు తగ్గిస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే ప్రజల పైన 20వేల కోట్ల రూపాయల విద్యుత్ బారాలను మోపుతుందని విమర్శించారు మరొకపక్క కార్పొరేట్లకు వరాలు కట్టబెడుతూ ప్రజల పైన భారాల మోపే విధంగా విద్యుత్ సంస్కరణ ప్రభుత్వం చేపడతాం ఎవరికి ప్రయోజనం అని ప్రశ్నించారు ప్రజలకు సరైన నాణ్యమైన విద్యుత్తును అందచేయబోగా కరెంటు కోతలతో ఇబ్బందులకు గురి చేస్తూ మరొకపక్క విద్యుత్ బిల్లుల భారాలను వేయడం సరైనది కాదన్నారు ప్రభుత్వం ఇట్లాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు పొగాకు పూర్ణ పట్టణ కమిటీ సభ్యులు నోములకొండ జిల్లా కమిటీ సభ్యులు బాతిరెడ్డి బాబ్జి పట్టణ నాయకులు పున్నాన్ని అప్పలనాయుడు బుడితి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు

## మరోసారి నేనే సీఎం..

2028 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగడం కల్లేనన్నారు. ప్రజలు మళ్లీ తనకే ఒక అవకాశం ఇస్తారన్న విశ్వాసం ఉందన్నారు. 2028లోగానే అటువంటి చాన్స్ రానుందన్నారు. తాను జ్యోతిష్యుడు కాదని అయితే విశ్వాసంతో చెబుతున్నానన్నారు. ఐదేళ్లు పాలన సాగించేందుకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నానన్నారు. గతంలో 14 నెలల పాలనలో మరొకరి చేతిలో కీలుబొమ్మలాగా మారానన్నారు.

## విజయనగరం జిల్లా గొర్లలో వరుస మరణాలపై సమగ్ర విచారణ

ప్రాంతంలో నీటిని ఎప్పటికప్పుడు పరీక్షలకు పంపాలని....సమస్య పరిష్కారం అయ్యేవరకు తాగునీరు సరఫరా చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. వైద్య శిబిరాలు కొనసాగించాలని సీఎం సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ధైర్యం చెప్పి.. సమస్య పరిష్కారం అయ్యేవరకు వారికి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

## మోదీపై కంచి శంకరాచార్య ప్రశంసలు

ద్వారా ఎన్నో మంచి పనులు చేయిస్తున్నారని అన్నారు.

**ఎన్డీయే/నరేంద్ర దామోదర్ దాస్ కా అనుశాసన్**

ఎన్డీయే ప్రభుత్వ పాలనను "నరేంద్ర దామోదర్‌దాస్ కా అనుశాసన్"గా విజయేంద్ర సరస్వతి స్వామి అభివర్ణించారు. ఇది..భద్రత, సౌఖ్యం, పౌరుల క్షేమంపై దృష్టిసారించిన మోడల్ గవర్నెన్స్ అని అన్నారు. సామాన్యుడు సహజంగా ఎదుర్కొనే సవాళ్ల గురించి మోదీకి మంచి అవగాహన ఉందని, ఆ సవాళ్లను తొలగించే దిశగా ఆయన పనిచేస్తున్నారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల పట్ల ఎంతో కనికరంతో పనిచేస్తోందని, ఇందుకు కోవిడ్ సమయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలే ఉదాహరణ అని అన్నారు. దేశంలోనే ఏ ఒక్క పౌరుడిని ఆకలితో నిద్రపోనీయలేదని, ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పేరుతో అందరికీ కడుపునింపిందని చెప్పారు. పాలన సాగించడంలో ప్రపంచానికే ఎన్డీయే ప్రభుత్వం 'రోల్ మోడల్'గా నిలిచిందని, సాంస్కృతిక పునరుజ్జీవనంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, అందుకు సోమ్‌నాథ్, కేదార్‌నాథ్‌లే ఉదాహరణలని చెప్పారు. కశ్మీర్‌లో ఇటీవల ఎన్నికల నిర్వహించడాన్ని కూడా స్వామీజీ ప్రశంసిస్తూ, ప్రధానమంత్రి మోదీతో తనకు చిరకాల పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. తొలుత సంస్కృతంలో స్వామి మాట్లాడుతూ, ఈరోజు నేత్ర ఉత్సవ్‌ను చూసే అవకాశం కలిగిందని, సేవకు సంబంధించిన కీలక సందర్భం ఇదని అన్నారు. ఇది కోయంబత్తురులో ప్రారంభమై, ఇప్పుడు 17వ ఆసుపత్రి మొదలైందని, యూపీలో రెండు ఆసుపత్రులు కాన్పూర్, వారణాసిలో ఉన్నాయని చెప్పారు.

సోమవారం 21-10-2024
తెలంగాణ TELANGANA MUCHATLU TELTEL12273 ముచ్చట్లు తెలుగు దిన పత్రిక

# రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి




హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు : హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన వర్షాకాలపు రైతు భరోసా 15000 ఇవ్వకుండా ఎగగొట్టిన తీరును నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రగల్బాలు పలికి రైతు ఓట్లతో గద్దెనెక్కి తీరా రైతులను విస్మరించడం చాలా సోచనీయమని పేర్కొంటూ రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిందో వెంటనే ఈ వర్షాకాలపు రైతు భరోసా క్రింద ఇవ్వవలసిన 15 వేల రూపాయలు వెంటనే అందజేయాలని లేని పక్షంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రైతులందరినీ కూడగట్టి రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ మాజీ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, చాతల్ల వేణుగోపాల్, నద్దునూరి నాగరాజు, దికొండ బిక్షపతి, కుమారస్వామి, జనగాం శరత్, బోడ యుగంధర్, రాకేష్, ప్రశాంత్ రెడ్డి, జన్ను కిషన్, నలిగేటి సాంబయ్య, వెలుసోజు రవి, ఇమ్మడి ఎల్ల స్వామి, బిల్లా రఘు తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్ర పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

## పెన్షనర్ల సంఘం డిమాండ్




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పింఛన్దారుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్ పిఏటి) ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. పెన్షనర్ల సంఘం సమావేశం ఆదివారం స్థానిక రోటరీ నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. సమావేశంలోపరిశ పుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి సానుకూల ధృక్పథంతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం నగదు రూపంలో చెల్లించాలని, పిఆర్సిని సత్వరం విడుదల చేయాలని పుల్లయ్య కోరారు. పెన్షనర్లు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య సాయం పొందెందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శరత్ బాబు కృష్ణకుమారి, సత్యం, అబ్దుల్ జబ్బార్ గుబ్బల వెంకటేశ్వర్లు గుర్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఘనంగా ముగిసిన నేషనల్ లెవెల్ కాంక్రీట్ క్యూబ్ టెస్ట్ కాంపిటీషన్ కాంక్రీటో - 2కె24




భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నేషనల్ లెవెల్ కాంక్రీట్ క్యూబ్ టెస్ట్ కాంపిటీషన్ కాంక్రీటో – 2కె24డా. బి.వి. రాజు ఫౌండేషన్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ భీమవరం వారి విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం నందు శనివారం నేషనల్ లెవెల్ కాంక్రీట్ క్యూబ్ టెస్ట్ కాంపిటీషన్ కాంక్రీటో – 2%ఖ%24 ఘనంగా ముగిసిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమవరం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామరాజు హాజరయ్యారని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కేవలం కాంక్రీట్ క్యూబ్ టెస్ట్ పోటీ మాత్రమే కాకుండా, ఆధునికత, అభివృద్ధి, పర్యావరణ సుస్థిరతలపై కూడా దృష్టి పెట్టిందని అన్నారు. ఈ ఈవెంట్ ద్వారా విద్యార్థులు ఆధునిక కాంక్రీట్ మిశ్రమాలలో పర్యావరణానికి మేలు చేసే సాంకేతికతలు, అభివృద్ధి ప్రణాళికలపై, ఆవిష్కరించడంపై సుదీర్ఘంగా చర్చించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమవరం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ దుష్ప్రభావాలు లేకుండా నిర్మాణ రంగంలో ముందుకు సాగడం చాల అవసరమని, విద్యార్థులు నేడు ఆవిష్కరించే సాంకేతిక పరిజ్ఞానం పర్యావరణాన్ని కాపాడుతూ సుస్థిర అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమవరం ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామరాజు మాట్లాడుతూ, విద్యార్థులకు ఆధునికత, పర్యావరణ సుస్థిరత లక్ష్యాలను దృష్టిలో ఉంచుకున్న ఆవిష్కరణలకు 'కాంక్రీటో 2%ఖ%24' విశ్వసనీయ వేదికగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కే. విజయ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో దేశంలోని 20 వివిధ కళాశాలల నుండి 55 టీమ్స్ పాల్గొన్నాయని తెలిపారు. 'కాంక్రీటో – 2%ఖ%24' విజేతలకు ముప్పై వేల రూపాయల నగదు బహుమతులు ప్రదానం చేశామని, ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వేణు, వెల్లడించారు.

# ఆలయ విగ్రహ ధ్వంసం ఘటన చాలా హేయమైన చర్య, దోషిని కఠినంగా శిక్షించాలి

## -సున్నిత సమయం లో మత రాజకీయాలు, మత విద్వేషాలు తగవు

## -సమ్మాన్ ఎన్జీవో సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి & న్యాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాదిక్ షేక్ అడ్వకేట్.



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసం చాలా బాధాకరం, కుల , మత , రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఖండించాలి. సీసీ కెమెరాల్లో రికార్డయిన అనుమానితుడు ముంబై వాసి గా గుర్తింపు , పోలీసు విచారణ కొనసాగుతుంది ప్రతి ఒక్కరూ సంయమనం పాఠించాలి అని అడ్వకేట్ సాదిక్ షేక్ కోరారు . ముత్యాలమ్మ గుడి సందర్శనకు వెళ్లిన ఆర్మూర్ బిజేపి మ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఒక ముస్లిం ఆఫీసర్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు చాలా గర్హనీయం, రాజ్యాంగం పై ప్రమాణం చేసిన మ్మెల్యే డ్యూటీ లో ఉన్న పోలీసు అధికారిని పేరు అడిగి అవమానించడం, బెదరించడం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం గర్హనీయం పోలీసు అసోసియేషన్ వారు కంప్లయింట్ చేసి చర్యలు తీసుకుంటూ ఆఫీసర్ కి బేషరతు క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఒక మస్జిద్ లో పవిత్ర గ్రంథాలను, పుస్తకాలను, ఎత్తుకొని వెళ్లి ముస్లిమేతర వ్యక్తి పాత సామానుల కొట్టులో అమ్మిన ఘటన కూడా చోటు చేసుకోవడం శోచనీయం అన్నారు. ఇటువంటి సున్నిత అంశంలో విద్వేషాలు రెచ్చగొట్టడం తగదు . శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా, ఓటు బ్యాంకు, మత రాజకీయం చేసే పార్టీలు నాయకుల పై నిఘా పెడుతూ పోలీసు లు కట్టడి చేయాలి అని కోరారు. మందిరాలు, చర్చీలు, మస్జిద్ లు తదితర మతపరమైన కట్టడాలను ధ్వంసం చేయడం, ఆచారాలను ఆపహాస్యం చేయడం మన భారతదేశ లౌకికవాదం భిన్నత్వం లో ఏకత్వం మత శాంతి కి విఘాతం కల్పించడం మనోభావాలను దెబ్బ తీయడం చాలా పెద్ద నేరం అని పేర్కొంటూ సామాజిక మాధ్యమాల్లో ఇటువంటి సున్నిత వార్తలను షేర్ చేయకుండా బాధ్యత కలిగిన పౌరులుగా శాంతి భద్రతలను మత సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు .


# గొప్ప వ్యక్తి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరం

## జర్నలిస్ట్ నాయకపు సుభాష్ సంతాప సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి




హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు : సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి క్రైమ్ రిపోర్టర్ నాయకపు సుభాష్ గుండె పోటుతో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. హనుమకొండ బీమారంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ పాత్రికేయులు నాయకపు సుభాష్ సంతాప సభలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొని కి.శే. నాయకపు సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తికి న్యాయం చేస్తూ ప్రజల సమస్యల పట్ల అంకితభవంతో పనిచేసే గొప్ప వ్యక్తి సుభాష్ అని అన్నారు. 20 సంవత్సరాలుగా తనతో వ్యక్తిగతంగా ఎంతో సన్నిహితంగా సుభాష్ ఉండేవారని గుర్తు చేసుకున్నారు. భీమారం అభివృద్ధి, ప్రజల సమస్యలను పలుమార్లు తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. తన గురించి కాకుండా అందరి కోసం ఆలోచించే గొప్ప వ్యక్తి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. సుభాష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సుభాష్ పేరు పై కమీటీ హాల్ నిర్మానికి ఎంపీ కడియం కావ్య ఫండ్స్ నుండి 20 లక్షల లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ,టియూడబ్ల్యుజె హెచ్ 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్,పియూడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు సుధాకర్,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ కనకరాజు నారాయణ,కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ నాయకులు లెనిన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మీల కుమారుడు భార్గవ్ పెళ్లి చిద్విత సాయితో ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సండ్ర ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ లోని బోనకల్ రోడ్ నందు ఉన్న శ్రీ లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు హాజరై నూతన దంపతులకు పూల బోకే ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన చీకటి అప్పారావు గిరిజ దంపతుల కుమార్తె దీక్షిత చౌదరి, కాకర్ల సాయి యశ్వంత్ ల వివాహం ఇటీవల జరుగగా ఆదివారం నాడు ఖమ్మం లో వారి నివాసానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వర రావు, తాటి వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, దిశ కమిటీ మాజీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, వైరా బి.ఆర్.ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, జవ్వాజి రవి, తాళ్లూరి శ్రీనివాస్ చౌదరి, కొడగంటి ఆంజనేయులు, ఎదునూరి శ్రీను, గొల్లమందల విజయ్, షేక సైదా, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి, రేగళ్ల కృష్ణప్రసాద్, సింగవరపు నరేష్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.


# కూటమి ప్రభుత్వం తో రాష్ట్రాభివృద్ధి

మాడుగుల అక్టోబర్ 20 తెలంగాణ ముచ్చట్లు : కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి పేర్కొన్నారు, మండలంలో. గాదిరాయి గ్రామంలో శనివారం పల్లెపండగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్.ఆర్. ఈ జి ఎస్.నిధుల నుండి మంజూరైన 70 లక్షల తో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు గ్రామ సర్పంచ్ పెంటకోట జగన్నాథరావు. అధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు తో పాటు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు విచ్చేశారు. స్థానిక రామాలయం వద్ద జరిగిన సమావేశంలో గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను.టీడీపీ మండల అధ్యక్షులు. జగ్గారావు. సర్పంచ్ జగన్నాథరావు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళారు. దీనిపై స్పందించిన.ఎమ్మెల్యే గాదిరాయి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని.హామీ ఇచ్చారు.

# పిలిస్తే పలుకుతాం....!

- 24 గంటలూ అందుబాటులోనే ఉంటాం...
- ఖమ్మం, పాలేరు రెండూ కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయ్
- బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొౘ్చు
- పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి బాధ్యత
- కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని... ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని... ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని... బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొౘ్చని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమందిబాధితులు పొంగులేటి కార్యాలయ తలుపుతడుతు న్నారని... వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు, మూడు కాలనీల్లో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ప్రస్తుతం వారి స్థితిగతులను పరిశీలించారు. కాలనీలో వేయాల్సిన రోడ్లు, డ్రైనేజీ తదితర వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని మంత్రి పొంగులేటి చొరవతో నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలేరు మంత్రి పొంగులేటి సొంతిల్లని కంటికి రెప్పలా కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో కొత్త పుంతలు తొక్కించాలనే ధ్యేయంతో మంత్రి పొంగులేటి ముందుకు సాగుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ కాలనీకి రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. ఇక్కడి ప్రజల సంక్షేమ బాధ్యత ఆయనదేనని ఎవరూ కూడా అధైర్యపడ్సాన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, అజ్మీరా అశోక్ నాయక్, బాణోతు కిషోర్ నాయక్, బాణోతు దివ్య, బాణోతు హరి, ధరావత్ నారాయణ, బాణోతు సాయి, గుగులోత్ శ్యామ్‌లు ఉన్నారు.

# సమస్యలు తెలుసుకునేందుకే పల్లె పండగ

## జనసేన మండలాధ్యక్షులు గొర్రు పోటు రామూర్తి నాయుడు



**దేవరాపల్లి (మాడుగుల) తెలంగాణ ముచ్చట్లు :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలు తెలుసుకావడానికే రాష్ట్ర డిప్యూటీ సీఎం పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమాన్ని రూపొందించారని దేవరాపల్లి జనసేన పార్టీ మండలధ్యక్షులు గొర్రుపోటు రామూర్తి నాయుడు.అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెల వ్యవధిలో అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా పరిపాలన అందిస్తుందని కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు.డిప్యూటీ సీఎం పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రాభివృద్ధి.జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.20 వ తారీఖు ఆదివారం దేవరాపల్లి. మరియు మండలంలో వాలాబు. కాశీపురం. నాగయ్య పేట. తదితర గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి. పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్. మరియు నియోజక వర్గ కూటమి నాయకులు హాజరు కానున్నట్టు చెప్పారు. కావున ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

# కూటమి నాయకులు మద్యం ప్రియుల్ని దోచేస్తున్నారు

## బహిరంగ ప్రదేశాల్లో షాపులు పెట్టొద్దు




**కే కోటపాడు, (మాడుగుల) తెలంగాణ ముచ్చట్లు :** కూటమి నాయకులు మద్యం ప్రీయుల్ని దొచేస్తున్నారని. మద్యం షాపులను బహిరంగ ప్రదేశాల్లో పెట్టవద్దని. ఊరుకు దూరంగా పెట్టాలని అదిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు, శనివారం కే కోటపాడు సిఐటియు కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు, కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల్లో పాత మద్యం అమ్మకాలు జరుగు తున్నాయని తెలిపారు ఎక్సైజ్ అధికారులు దీనిపై వెంటనే చర్యలు,తీసు కోవాలని కోరారు ఎట్టి పరిస్థితుల్లోను మద్యం వ్యాపారులకు సహకరించ వద్దని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన మద్యం పాలసీ ప్రకారం జిల్లా ఉన్నతాధికారులుచే వేలం పాటలు నిర్వహించి ఈనెల 16 నుండి నూతన దుకాణాలు ఏర్పాటుకు ఎక్సైజ్ అధికారులు తాత్కాలిక పర్మిషన్ అంటూ పచ్చ జెండా ఊపారని తెలిపారు. బడి గుడి కాంప్లెక్స్ ఊరు మద్యలో నిభంద నలు పాటించ లేదన్నారు.సిండి కేట్ గా మారిన అధికార కూటమి,నాయకులు. మద్యం వేలం పాటల్లోనూ,అధిక ధరలకు మద్యం అమ్మకాలు చెపాడుతూ, ప్రజలు డబ్బును లాగెస్తున్నారని తెలిపారు, అధిక ధరలతో మద్యం అమ్మకాలకు ప్రభుత్వ పెద్దపీట వేసిందని తెలిపారు. దీనికి ఎక్సైజ్ అధికారులు వత్తాసు పలుకుతు సాధారణ, మధ్య తరగతి ప్రజానీ కాన్ని నిలువునా దోచు కుంటున్నారని.మండిపడ్డారు.. మద్యం వ్యాపారాల్లో అదికార పార్టి ప్రజాప్రతి నిధులు దూర్చవద్దని చేబుతున్నారని తెలిపారు ఈకార్యక్రమంలో గండి నాయన్ బాబు యర్రా దేముడు ఇర్లె నాయుడుబాబు వి సూర్యనారాయణ గాడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

# 23 న తెన్నేటి రైతు ఉత్పత్తి దారుల సమావేశం



**మాడుగుల అక్టోబర్ 20 తెలంగాణ ముచ్చట్లు :** తెన్నేటి రైతు ఉత్పత్తి దారుల సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 23 బుదవారం మాడుగుల తహశీల్దార్ కార్యాలయం సమీపంలో వున్న సేవాభారతి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు సంఘ చైర్మన్ పిల్లా నాయుడు .ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్.శాసన సభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి. భారతీయ కిసాన్ సంఘ్ .అఖిల భారత కార్య కారిణి సభ్యులు జలగం కుమార్ స్వామి.తో పాటు పలు వరు ముఖ్య రైతు నాయకులు హాజరు కానున్నట్టు చెప్పారు కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

# మంత్రి లోకేష్‌ను కలిసిన మల్ల సురేంద్ర



**అనకాపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** విశాఖపట్నం . టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర విద్య, ఐటీ, శాఖ రాష్ట్ర మంత్రివర్యులు తన రెండు రోజుల పర్యటన ముగించుకొని వెళుతున్న సందర్భంలో తెలుగు దేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వీనర్ మల్ల సురేంద్ర మర్యాదపూర్వకంగా. కలిశారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసినప్పుడు నుండి ఆంధ్ర రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురావాలని, కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని , మీరు చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేస్తూ, అలాగే ప్రజా దర్బార్లో సమస్యలు పరిష్కరించడంలో మీరు చేస్తున్న కృషికి రాష్ట్ర ప్రజలందరూ స్వాగతిస్తున్నారని, మరియు రాష్ట్రం మొత్తం మీద తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ఎన్నో సంవత్సరాల నుండి కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలు, నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారని, వీలైనంత తొందరగా పార్టీ కోసం, విధేయులుగా ఉన్న వాళ్ళని గుర్తించి మంచి గౌరవం దక్కేలా చొరవ చూపాలని మల్ల సురేంద్ర. నారా లోకేష్ కు తెలియజేశారు.

# బత్తుల ను కలిసిన కూటమి నాయకులు



**మాడుగుల, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబును. ఎం కోడూరు కూటమి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కోపరేటివ్ అధ్యక్షులు బీజేపీ నాయకులు గొల్లవిల్లి రాజేష్. తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామూర్తి. టీడీపీ సీనియర్ నాయకులు జల్లి సూర్య ప్రకాశరావు. మరియు కూటమి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియ జేసి. ఘనంగా సన్మానించారు. టీడీపీ బలోపేతానికి సమిష్టి కృషితో పనిచేసిన బత్తుల తాతయ్య బాబు సేవలను గుర్తించి. రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ గా నియమించడం. అభినందనీయమని. కొనియాడారు. మున్ముందు. తాతయ్య బాబు మరన్ని.ఉన్నతమైన పదవులు అవరోదించాలని కోరారు. గొల్లవిల్లి అప్పారావు.ఎన్నేటి కొండలరావు శానాపతి రాము.జల్లి హరి.తమరపల్లి రమేష్.జల్లి మచ్చిరాజు. బాబును కలిసిన వారిలో వున్నారు.

# బొడ్డరేవులో విద్యుత్ చార్జీలపై నిరసన




**మాడుగుల,తెలంగాణ ముచ్చట్లు :** మండలంలో శంకరం పంచాయితీ బొడ్డరేవు గ్రామంలో శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలపై నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇ.నరసింహమూర్తి.మండల నాయకురాలు.భవాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండేటటువంటి ప్రజలందరికీ గతంలో వాడుకున్న విద్యుత్తుకు నేడు బిల్లులు కట్టించుకునే విధానం మానుకోవాలని. విద్యుత్ చార్జీల్లో ఇందన సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలు సెస్సులు వెంటనే రద్దు చేయాలని. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై 20వేల కోట్ల భారాలను వెంటనే రద్దు చేయాలని. కార్పొరేటర్లకు వరాలు కట్టబెట్టి సామాన్య ప్రజలపై బారాలు మోపి విద్యుత్ సంస్కరణ వెంటనే మానుకోవాలని. గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి విద్యుత్ సవరణ చట్టాలు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన, వ్యతిరేకించాయి. కానీ ఈనాడు అధికారంలోకి రాబోయే సరికి అదేవిధంగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరును సిపిఎం పార్టీ దీన్ని ఖండిస్తుంది.ప్రజలు దిన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఈ విధానాల అమలు మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని నరసింహమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బుసరి.మల్లుదోర.బచ్చల.ఈశ్వరావు. పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక




EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in